అల్లూరి సీతారామరాజు

ఆశ్రమ పాఠశాలను సందర్శించిన పిఒ

ప్రజాశక్తి -హుకుంపేట: మండలంలోని సంతారి పెదగరువులో గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలలో ఐటీడీఏ పీవో అభిషేక్ పర్యటించారు. ప్రభుత్వం సరఫరా చేసిన టీవీలను ఫర్నిచర్లను పరిశీలించారు. మెనూ అమలుపై తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం పిఒ మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయులే పునాదులు వేయాలని సూచించారు. పరిసరాలను శుభ్రం చేయాలన్నారు. విద్యతో పాటు ఆరోగ్యం, పరిశుభ్రత ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయు రాలు కొండమ్మ పాల్గొన్నారు.

విద్యార్థిని ప్రశ్నలు అడుగుతున్న పిఒ

ప్రణాళికతోనే గ్రామాల అభివృద్ధి

- ప్రాధాన్యతలను గుర్తించి తీర్మానాలు పంపండి - గ్రామసభలో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్

ప్రజాశక్తి -పాడేరు: గ్రామ పంచాయితీలే దేశానికి పట్టు గొమ్మలని, వాటి అభివృద్దే ధ్యేయంగా గ్రామ సభల పేరుతో జిల్లాలో 430 పంచాయతీల్లో ఒకే రోజు గ్రామ సభలు నిర్వహించి ఉపాధి హామీ పనుల ద్వారా చేపట్టాల్సిన అభివృద్ధి పై ప్రజలతో తీర్మానాలు చేయిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ స్పష్టం చేసారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం పాడేరు మండలం డోకులూరు పంచాయతీలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, డ్రెయిన్, సిమెంట్ రోడ్లను ప్రాదాన్యతల వారీగా నిర్మిస్తామని తెలిపారు. సామాజికంగా అవసరమైన మౌలిక వసతులు కల్పించి స్వర్ణ గ్రామాలుగా తీర్చి దిద్దడానికి కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామస్తులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులు నాణ్యతావంతంగా చేయాలని, చెల్లింపులలో పారదర్శకత పాటించాలని సూచించారు. డోకులూరు గ్రామంలో జల సంరక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, జల జీవన్ మిషన్ ద్వారా శివారు ఇండ్లకు కూడా నీటి సరఫరా చేయాలని ఆదేశించారు. గ్రామ సభల నిర్వహణతో స్థానిక సమస్యలు తెలుసుకుని ప్రాదాన్యతలను గుర్తించి గ్రామ తీర్మానాలను పంపించాలన్నారు ప్రభుత్వం నిర్దేశించిన నాలుగు అంశాలపై చర్చించి గ్రామ నిర్మాణంతో గ్రామ వికాసం దిశగా అడుగులు వేయాలన్నారు. ఈ గ్రామ సభలో జిల్లా పంచాయతి అధికారి టి. కొండల రావు, డివిజినల్ పంచాయతి అధికారి పిఎస్ కుమార్, డ్వామ పిడి శివయ్య, ఎంపిడిఓ సాయి నవీన్, సర్పంచ్ కే. సన్నిబాబు, వైస్ సర్పంచ్ కే.కొండమ్మ, వార్డు సభ్యులు రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభలో మాట్లాడుతున్న కలెక్టర్

చెక్కును అందజేస్తున్న కలెక్టర్

'కలుషిత ఆహారం' ఘటనలో

బాధిత కుటుంబాలకు పరిహారం అందజేత

ప్రజాశక్తి-పాడేరు: ఈ నెల 17వ తేదీన అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం కైలాసపట్నంలోని అనాద ఆశ్రమంలో ఫుడ్ పోయిజినింగ్‌తో మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలకు ఒక్కొక్కరికీ రూ.పది లక్షలు చొప్పున రాష్ట్ర ముఖ్యమంత్రి ఎక్స్-గ్రేషియో గా ప్రకటించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో మృతి చెందిన ముగ్గురు విద్యార్థుల కుటుంబీకులకు రూ.పది లక్షల చొప్పున రూ.30 లక్షల చెక్కులను కలెక్టర్ దినేష్‌కుమార్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు మృతి చెందడం బాదాకరమన్నారు. తీవ్ర అస్వస్థతకు గురైన ఒక్కొక్క విద్యార్థి వైద్య ఖర్చులకు రూ.50 వేల చొప్పున చెక్కులను అందించారు. అదేవిధంగా స్వల్ప అస్వస్తతకు గురైన మిగిలిన విద్యార్థులకు రూ. ఐదు వేల చొప్పున అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అందించిన ఈ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పిల్లలకు పౌష్టికాహారం అందించాలన్నారు. సంతలలో అమ్ముతున్న నకిలీ సరుకులు కొనుగోలు చేయవద్దని సూచించారు. ప్రభుత్వం అన్ని సౌకర్యాలతో ఏర్పాటు చేసిన వసతి గృహాలలో మాత్రమే చేరాలని సూచించారు. అనుమతి లేని ప్రైవేటు వసతి గృహాల్లో చేరవద్దన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, తల్లి దండ్రులకు సైకియాట్రీ అసిస్టంట్ ప్రొఫెసర్ రాహుల్, ఆసుపత్రి మెడికల్ పర్యవేక్షకులు . విశ్వ మిత్రలతో కౌన్సిలింగ్ ఇచ్చారు. ఆసుపత్రి ఆవరణలో దుకాణాలు తొలగించాలని జిల్లా కలెక్టర్ ఆయా దుకాణ దారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి వి. అభిషేక్, డిఆర్ఓ బి.పద్మావతి, డిఎంహెచ్ఓ . జామల్ బాష, గిరిజన సంక్షేమ డిడి ఐ.కొండలరావు, తదితరులు పాల్గొన్నారు.

27న నేత్ర వైద్య శిబిరం

ప్రజాశక్తి దుంబ్రిగుడ: ఈనెల 27న మండల కేంద్రంలోని దుంబ్రిగుడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎల్ వి ప్రసాద్ కంటి ఆసుపత్రి విశాఖపట్నం ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారి పి రాంబాబు తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కంటి వ్యాధితో బాధపడుతున్న గిరిజనులు ఈ శిబిరంలో పాల్గొని ఉచితంగా వైద్య సేవలు చేయించుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కల్వర్టు మరమ్మతు చేపట్టాలి

ప్రజాశక్తి-ముంచింగిపుట్టు: ఇటీవల కురిసిన వర్షాలకు మండలంలోని కర్రిముఖిపుట్టు గ్రామ పంచాయతీ రాకసరాయి గ్రామ సమీపంలోని కూలిన కల్వర్టును మరమ్మతు చేపట్టాలని వాహన చోదకులు కొర్ర నూకరాజు, గేమ్మెలి వెంకటరావు, కొర్ర నాని బాబు తదితరులు శుక్రవారం కోరారు. కల్వర్టు కూలి నేటికీ నెల రోజులు గడుస్తున్న అధికారులు కనీసం మరమ్మతు చేపట్టలేదని విమర్శించారు. ముంచింగి పుట్టు నుండి కుమ్మడ, బూసిపుట్టు, జామి గూడా, ఒరిస్సా సరిహద్దు ప్రాంతాలకు ప్రజలు రాక పోకలు సాగిస్తున్నారన్నారు. కల్వర్టు ప్రదేశంలో ప్రమాదాల సూచిక బోర్డులు కనీసం ఏర్పాటు చేయలేదన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి నూతన కల్వర్టు నిర్మాణాలు చేపట్టాలని కోరారు.

కల్వర్టును పరిశీలిస్తున్న నాయకులు

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న చిన్నయ్యపడాల్, తదితరులు

5న ధర్నాలను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి- చింతపల్లి: సెప్టెంబర్ 5న సీఎండి జెన్కో సబ్ స్టేషన్‌ల ముందు జరిగే ధర్నాలను విద్యుత్ కార్మికులు జయప్రదం చేయాలని విద్యుత్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మిక సంఘం అల్లూరి జిల్లా గౌరవ అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్ పిలుపునిచ్చారు. చింతపల్లి సబ్‌స్టేషన్ ముందు కార్మికులతో కలిసి సెప్టెంబర్ 5న జరిగే ధర్నా పోస్టర్ను విడుదల చేశారు. అనంతరం చిన్నయ్య పడాల్ మాట్లాడుతూ, విద్యుత్ సంస్థలో కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ బిల్ రీడర్స్ పీస్ రేట్ కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా 26,000 మంది ఉన్నారని, వీరు 30 సంవత్సరాలుగా సంస్థలో పని చేస్తున్నారని తెలిపారు. కార్మికులను రెగ్యులర్ చేసి, 2022 పిఆర్సి వేతనాల ఏరియర్స్ వెంటనే చెల్లించాలన్నారు. మీటరు రీడర్స్, పిసు రెట్ కార్మికులకు స్టోర్ హమాలీలకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. హెల్త్ కార్డు సౌకర్యం కల్పించాలన్నారు. ప్రతి సబ్ స్టేషన్ లో నైట్ వాచ్మెన్‌ను నియమించాలని, కారుణ్య నియామకాలు వెంటనే చేపట్టాలని కోరారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ 10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం మండల నాయకులు సత్యనారాయణ, శివ ప్రసాద్, రమణ పాల్గొన్నారు.

అసంపూర్తిగా వదిలేసిన భవనం వద్ద నిరసన తెలుపుతున్న స్థానికులు

అసంపూర్తిగా పాఠశాల భవన మరమ్మతులు

- మధ్యలో నిలిచిపోయిన కొత్త భవన నిర్మాణం - పట్టించుకోని అధికారులు - ఇబ్బంది పడుతున్న పెద్ద గంగవరం స్కూల్ విద్యార్థులు

ప్రజాశక్తి-సీలేరు

జికె.వీధి మండలం దారకొండ పంచాయతీ పెద్ద గంగవరం పాఠశాల భవనం పశువుల శాల కంటే అధ్వానంగా ఉంది. ఈ భవన మరమ్మతులకు నిధులు విడుదలైనా పనులు అరకొరగానే చేపట్టారు. 1985లో ఈ పాఠశాల భవనం నిర్మాణం చేశారు. నాటి నుండి దీనికి మరమ్మతులు చేయకపోవడంతో శిథిల స్థితికి చేరింది. దీంతో ఈ భవనం మరమ్మతులకు వైసిపి ప్రభుత్వం నాడు- నేడు పనుల్లో భాగంగా రూ.8 లక్షలు విడుదల చేసింది. మరో వైపు పక్కనే కొత్త భవనం నిర్మాణానికి మరో రూ.30 లక్షలు మంజూరు చేసింది. అయితే పాత భవనానికి మరమ్మతు పనులు అరకొరగానే చేశారు. రూ.8 లక్షలు నిధులు విడుదలైనా నేటికీ తలుపులు, కిటికీలు ఏర్పాటు చేయలేదు. పాఠశాలకు నేమ్ బోర్డు సమకూర్చలేదు. రంగులు వేయలేదు. పాత పాఠశాల భవనం మరమ్మతులు పూర్తి కాకపోవడంతో విద్యార్థులకు తరగతుల నిర్వహణకు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. మరో వైపు కొత్త భవనం నిర్మాణ పనులు చేపట్టి గోడులు వరకు కట్టి అసంపూర్తిగా వదిలేశారు. పాత స్కూల్ భవనం మరమ్మతు పనులు పూర్తిస్థాయిలో చేయకపోయినా, నూతన భవన నిర్మాణం మధ్యలో నిలిపివేసినా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులు, కాంట్రాక్ట్ నిర్లక్ష్యం వల్లనే నేటికీ పనులు పూర్తి కాలేదని చెబుతున్నారు. గిరిజన పాఠశాలల పట్ల అధికారుల నిర్లక్ష్యానికి ఇదే నిదర్శనమని మండిపడుతున్నారు. డబ్బులు పూర్తిస్థాయిలో మంజూరైనా పనులు చేయకపోవడం ఏమిటనీ ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అల్లూరి జిల్లా కలెక్టర్, పాడేరు ఐటీడీఏ పీవో, విద్యాశాఖ అధికారులు స్పందించి పాత స్కూల్ భవనం మరమ్మతులు పూర్తి చేయాలని, మధ్యలో నిలిచిపోయిన కొత్త భవనాన్ని తక్షణమే నిర్మాణ పనులు చేపట్టడానికి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ఆయిల్ పామ్ సాగును పరిశీలిస్తున్న శశిధర్‌రెడ్డి తదితరులు

ఆయిల్‌పామ్, జీడిమామిడి సాగు పరిశీలన

ప్రజాశక్తి-కొయ్యూరు : మండల కేంద్రం కొయ్యూరు గ్రామంలో ఆయిల్ పామ్, జీడిమామిడి పంటల సాగును వాటర్ షెడ్ డిప్యూటీ కమిషనర్ ఆర్.శశిధర్‌రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా వచ్చే లబ్ధి వివరాలను రైతులకు వివరించారు. ఆయిల్ పామ్‌కు ఎరువులు ఉపాధి హామీ పథకం ద్వారా అందించాలని రైతు కోరారు. ఈ కార్యక్రమంలో ఎపిడి లోకేష్, ప్లాంటేషన్ మేనేజర్ కె.జియా, ఎపిఒ బి.శ్రీనివాసరావు, జెఇ వీర్రాజు, వాటర్ షెడ్ పిఒ శంకరరావు, టిఎఎస్ ధర్మారావు, సుబ్బారావు, ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణ పాల్గొన్నారు.

ఆలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-రంపచోడవరం : రంపచోడవరంలో దేవిగుడి పునర్నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి, విజయ్‌భాస్కర్ దంపతులు శుక్రవారం శంకుస్థాపన చేశారు. గతంలో రోడ్డు విస్తరణ సమయంలో ఆలయాన్ని అధికారులు తొలగించారు. రోడ్డు విస్తరణ కాగా మిగిలిన స్థలంలో గ్రామస్తులందరూ ఆలయాన్ని పునర్నిర్మాణం చేయాలని నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం ఆలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో అడ్వకేట్ ప్రకాష్, మాజీ సర్పంచ్ వై నిరంజనీ దేవి, టిడిపి మండల మాజీ అధ్యక్షులు అడబాల బాపరాజు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

దర్యాప్తు వివరాలు బయటపెట్టాలి

- ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్

ప్రజాశక్తి-హుకుంపేట: మండల కేంద్రంలో గిరిజనేతరులు చేపట్టిన అక్రమ నిర్మాణాలను ఐటిడిఎ పిఓ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌శర్మలు ఈనెల 13న పరిశీలించి వాటిపై సమగ్రంగా దర్యాప్తు చేసి 20వ తేదిన అందజేయాలని రెవెన్యు అధికారులను ఆదేశించారని, ఆ దర్యాప్తులో వెలుగు చూసిన విషయాలను బహిర్గతం చేయాలని ఆదివాసి గిరిజన సంఘ అధ్యక్ష కార్యదర్శులు పి సోమన్న, కృష్ణారావు లు ప్రకటనలో డిమాండ్ చేశారు. 1/70 చట్టం రక్షణ కోసం చేపట్టిన చర్యలు, అక్రమ దారులపై ఎల్ టి ఆర్ కేసుల నమోదు తదితర అంశాలపై ప్రజాలకు సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. అక్రమ కట్టడాపై పూనాది స్థాయి లో పిర్యాదు చేసినా వాటిని రెవెన్యూ అధికారులు ఒక్కటైనా నిలుపుదల చేసిన పాపాన పోలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజల పక్షాన పని చేయాలని వారు కోరారు.

చెడు వ్యసనాలతో భవిష్యత్తు నాశనం

ప్రజాశక్తి-పాడేరు: గంజాయి వంటి మత్తు పదార్థాల జోలికి పోయి భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ హిత బోధ చేసారు. శుక్రవారం ఉదయం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి సైబర్ నేరాలకు వ్యతిరేకంగా స్థానిక అంబేద్కర్ కూడలి వరకు ర్యాలీలో పాల్గొన్నారు. గంజాయికి వ్యతిరేకంగా మరొక ర్యాలీ ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద సంయుక్త కలెక్టర్ ఎం.జె అభిషేక్, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి వి. అభిషేక్ ప్రారంభించి అంబేద్కర్ కూడలి వరకు ర్యాలీలో పాల్గొన్నారు. ట్రాఫిక్ నిభందనలపై ఎస్పీ మరొక ర్యాలీని శతకం పట్టు వద్ద ప్రారంభించి ర్యాలీలో పాల్గొని అంబేద్కర్ కూడలికి చేరుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ, గంజాయి సాగుతో పాటు సేవించడంతో కలిగే నష్టాలపై అవగాహన కల్పించి మంచి వైపు నడిపించాలని సూచించారు. ఎస్పీ అమిత్ బర్దర్ మాట్లాడుతూ, సైబర్ నేరాలు పెరిగిన నేపథ్యంలో ఎటువంటి లింకులు ఓపెన్ చేయవద్దని సూచించారు. నిభందనలకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమాలలో సంయుక్త కలెక్టర్ . ఎం.జె అభిషేక్, ఎఎస్పి ధీరజ్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చిట్టబ్బాయి, ఎన్ఎస్-ఎస్ కో- ఆర్డినేటర్ గౌరీ శంకర్, లెక్చరర్ నాయుడు, డిఎంహెచ్ఓ జమాల్ బాష, డ్వామ పిడి శివయ్య, సిఐ నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉమెన్స్ హాస్టల్‌కు వెళ్లే దారిలో ఉన్న చెత్తాచెదారం

పాడేరులో పారిశుధ్యం అధ్వానం

ప్రజాశక్తి-పాడేరు టౌన్: పాడేరులో పట్టణంలోని పలు వీధుల్లో మురుగు కాలువలు అధ్వానంగా ఉన్నాయి. టిటిడిఎ వెనక ఉమెన్స్ హాస్టల్‌కు వెళ్లే దారిలో పారిశుధ్యం అధ్వానంగా ఉంది. గ్రామ సచివాలయం-3 పరిధిలోని సుండ్రుపుట్టు ప్రాంతంలో దోమల బెడద తీవ్రంగా ఉంది. మురికి కాలువలో పూడిక తీయక పోవడం, పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టక పోవడంతో దుర్గంధం వెదజల్లుతోంది. దోమలకు ఆవాసాలుగా మారుతున్నాయి. దీంతో పలువురు స్థానికులు, చిన్నారులు జ్వరాల బారిన పడుతున్నారు. సుండ్రుపుట్టులోని సాయిబాబా టెంపుల్ వద్ద రోడ్డు కింద వీధి ప్రాంతంలో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

ఘనంగా ఆంధ్ర కేసరి 152వ జయంతి

టంగుటూరి చిత్ర పటానికి పూలమాల వేస్తున్న రంపచోడవరం ఐటిడిఎ పిఒ సింహాచలం, సబ్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్ తదతరులు

ప్రజాశక్తి-రంపచోడవరం

స్వాతంత్ర్య సమరయోధుడు, ఆంధ్ర మద్రాస్ మొదటి ముఖ్యమంత్రి ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 152వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఐటిడిఎ సమావేశ మందిరంలో ప్రకాశం పంతులు చిత్రపటానికి రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం, సబ్ కలెక్టర్ యస్.ప్రశాంత్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీవో జనరల్ సిహెచ్ శ్రీనివాసరావు, పరిపాలన అధికారి డిఎన్‌వి రమణ, పిహెచ్ఓ చిట్టిబాబు, ఎస్ఓ మార్తమ్మ, సీనియర్ అసిస్టెంట్లు శ్రీనివాసరావు, ప్రభాకర్ రావు, చక్రధర్, వెంకటేశ్వరరావు, రాజారెడ్డి, రాజు, హెచ్‌ఎంసి అధికారి ఝూన్సీ, పీటర్, రాజన్ తదితరులు పాల్గొన్నారు.

కూనవరం : మండలంలోని కోతులగుట్ట కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో శుక్రవారం టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.మహేష్‌బాబు టంగుటూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన ఆంధ్రరాష్ట్రానికి చేసిన సేవలను గుర్తు చేసారు. పేదరికంలో పుట్టిన టంగుటూరి ఉన్నత చదువులు చదవడమే కాకుండా స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని బ్రిటీష్ వారిని ధైర్యంగా ఎదుర్కొని ఆంధ్రకేసరిగా పేరుపొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గైనకాలజిస్టు డాక్టర్ పి.శ్వేత, డాక్టర్ తేజ, ఫార్మాసీ ఆఫీసర్ టి.జోగారావు, సిబ్బంది జె.శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్ కె.రమేష్, సాయి కుమార్, రాధ, రాజేశ్వరి, తులసి, రవితేజ, సుబ్బారావు, నగేష్, సతీస్, దిలీప్ కుమార్, సుహాసిని, అఖిల్, బాపిరాజు, రాజు, బాలరాజు, లక్ష్మీ, శ్రావణి పాల్గొన్నారు.

టంగుటూరికి కలెక్టర్ ఘన నివాళి

పాడేరు : ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎం జె అభిషేక్ గౌడ్, ఐటిడి ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్‌లు ఘనంగా నివాళు లర్పించారు. స్థానిక ఐటీడీఏ మీటింగు హాలులో శుక్రవారం ఉదయం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. టంగుటూరి చిత్రపటానికి పూలమాలలు వేశారు.డిఆర్ఓ బి.పద్మావతి, ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం వెంకటేశ్వరరావు, ఐటిడిఏ పరిపాలన అధికారి హేమలత, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్, పాడేరు ఐటిడిఎ పిఒ అభిషేక్

శిథిలావస్థలో నిట్టమామిడి పాఠశాల భవనం

ప్రజాశక్తి -సీలేరు : జీకే వీధి మండలం జెర్రల పంచాయితీ పరిధి నిట్ట మామిడి గ్రామంలో ప్రాథమిక పాఠశాల భవనం శిథిలావస్థకు చేరుకుంది. దీంతో అది ఏ క్షణంలో కూలిపోయి విద్యార్థులకు ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. పాఠశాల గచ్చులు పూర్తిగా శిథిలమయ్యాయి. అయినా ప్రభుత్వ అధికార యంత్రాంగం ఎటువంటి చర్యలు చేపట్టలేదు. గత ప్రభుత్వం నాడు నేడు పనుల్లో భాగంగా నూతన పాఠశాల భవనాన్ని నిర్మించడానికి ఎటువంటి చర్యలు తీసుకోలేదు. వర్షాకాలంలో పాఠశాల నిర్వహణకు అనేక ఇబ్బందులకు గురి కావాలసి వస్తుంది. పాఠశాల అభివృద్ధిపై ప్రజా ప్రతినిధులు దృష్టి సారించడం లేదు. ఇప్పటికైనా మండల విద్యాశాఖ అధికారులు దృష్టి సారించి శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనం స్థానంలో నూతన భవనం అన్ని వసతులతో నిర్మించాలని విద్యార్థుల తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.

శిథిలావస్థకు చేరుకున్న నిట్టమామిడి ప్రాథమిక పాఠశాల ఇదే...

మన్యంలో గంజాయిని నిర్మూలిద్దాం

పలుచోట్ల అవగాహన, చైతన్య ర్యాలీలు

హుకుంపేటలో నిర్వహిస్తున్న గంజాయి నియంత్రణ అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి - పాడేరు: గంజాయి రహితంగా గిరిజన ప్రాంతాన్ని తీర్చిదిద్దాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో పోలీస్, ఉద్యానవన శాఖ, వైద్య ఆరోగ్య శాఖల అధికారులతో గంజాయి సాగు నిర్మూలన, ప్రత్యామ్నాయ పంటలపై శుక్రవారం సమావేశం నిర్వహంచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేసి గంజాయిను సమూలంగా నిర్మూలించాలని చెప్పారు. కళాశాలలు, పాఠశాలలు, పాలిటెక్నికల్ కళాశాలల్లో గంజాయి, మాదక ద్రవ్యాల అనర్థాలపై చర్చలు జరగాలన్నారు. ఆసుపత్రులలో డి ఎడిక్షన్పై వైద్యాధికారులకు తగిన శిక్షణ అందించి మత్తు పదార్థాలకు బానిసలైన వారికి కౌన్సిలింగ్ఇవ్వాలన్నారు.

జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్ మాట్లాడుతూ, ఏజెన్సీలో గంజాయిని సమూలంగా నిర్మూలించడానికి పటిష్టమైన చర్యలు చేపట్టామన్నారు. గంజాయి సాగు చేసినా, వినియోగించే వారిని గుర్తించి కఠినంగా కేసులు నమోదు చేస్తామన్నారు. అనంతగిరి, అరకు వ్యాలీ, జి.కె. వీధి, జి.మాడుగుల, ముంచంగిపుట్టు, పెదబయలు, చింతపల్లి మండలాలపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. వంద రోజుల కార్యచరణ ప్రణాళికలో 62 కేసులు నమోదు చేసామని చెప్పారు. 234 మంది నిందుతులపై చర్యలు చేపట్టామన్నారు. 4386 కేజీల గంజాయిని సీజ్ చేసామన్నారు. 64 ప్రాంతాలలో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఈ సమావేశంలో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సూపరింటెండెంట్ ఎస్. శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి. ఎస్. నంద్, జిల్లా ఉద్యాన వన అధికారి రమేష్ కుమార్రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జమాల్ భాషా, డిసిహెచ్ఎస్ కృష్ణారావు పాల్గొన్నారు.

హుకుంపేట: గంజాయికి దూరంగా ఉండాలని స్థానిక ఎస్సై సతీష్ సూచించారు. స్థానిక మెయిన్ రోడ్డు నుంచి మోదకొండమ్మ అమ్మవారి గుడి వరకు ఎస్సై బి.సతీష్ ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గంజాయికి దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ, జూనియర్ కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

డుంబ్రిగుడలో నిర్వహిస్తున్న గంజాయి వ్యతిరేక ర్యాలీ

డుంబ్రిగుడ: మండలంలోని అరుకు వారపు సంతలో గంజాయి నిర్మూలనపై స్థానిక పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శతుక్రవారం విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. గంజాయి వద్దు బంగారు భవిష్యతే ముద్దు అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై సంతోష్ కుమార్ మాట్లాడుతూ గంజాయి వంటి మత్తు పదార్థాలతో జీవితాలు నాశనం చేసుకోవద్దని పిలుపునిచ్చారు. గంజాయి సాగును విడనాడి ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించి ఆర్థికాభివృద్ధిని సాధించాలన్నారు. యువత గంజాయి జోలికిపోకుండా భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పోలీసులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి: గంజాయి సాగు, రవాణా చేసినా కఠిన చర్యలు తప్పవని స్థానిక ఎస్సై రాము హెచ్చరించారు. మండల కేంద్రంలో పోలీసుల ఆధ్వర్యాన భారీ ర్యాలీ నిర్వహించారు. మూడు రోడ్ల కూడలిలో ప్రారంభమైన ర్యాలీ మండలం పరిషత్ కార్యాలయం మీదుగా బాలికల పాఠశాల 1 వరకు ర్యాలీ కొనసాగింది. ఎస్సై రాము, జెడ్పీటిసి డి.గంగరాజు మాట్లాడుతూ, యువత, విద్యార్థులు మత్తు వ్యసనాలకు దూరంగా ఉండాలని భవిష్యత్ పాడు చేసుకొవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్సై రాంనాయుడు, జూనియర్ కాలేజ్ లెక్చరర్స్, విద్యార్థులు పాల్గొన్నారు

అనంతగిరలో నిర్వహిస్తున్న ర్యాలీ

'మీ కోసం' సమస్యలపై నిర్లక్ష్యం వద్దు

- జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్

ప్రజాశక్తి-పాడేరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేధికకు హాజరు కాని జిల్లా అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. మీకోసం వెబ్సైట్లో ఫిర్యాదులు నమోదైన 24 గంటల్లో శాఖాధికారులు పరిశీలించాలని సూచించారు. ఫిర్యాదులు పరిశీలించి తగిన చర్యలు చేపట్టకపోతే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసారు. జాయింట్ కలెక్టర్ ఎం. జె. అభిషేక్ గౌడ్, ఐటిడిఏ పిఓ. వి.అభిషేక్ లతో కలిసి ఐటిడిఏ సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించిన మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేధికలో వివిద మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 66 ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదులను సంబంధిత అధికారులకు ఎండార్స్ చేసి త్వరితగతిన పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

మీకోసంలో స్వీకరించిన ఫిర్యాదులు

హుకుంపేట మండలం దిగుడుపుట్టు గ్రామస్తుడు ఎ. కామేశ్వరరావు, దిగుడుపుట్టు గ్రామం పరిధిలో 400 ఎకరాల భూములకు సాగునీరు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఎత్తిపోతల పథకం సాగునీరందించాలని వినతి పత్రం సమర్పించారు. హుకుంపేట మండలం కొట్నాపల్లి గ్రామానికి చెందిన ఆర్.రామన్న దొర జాతీయ రహదారి నిర్మాణానికి బండ రాళ్లను బ్లాస్టింగ్ చేయడంతో తన ఇంటికి నష్టం వాటిల్లుతుందని ఫిర్యాదు చేసారు. జి.మాడుగుల మండలం మండలం వంజరి గ్రామస్తుడు వంజరి సింహచలం నాయుడు తన భూమి పట్టా నెం.45లో పది సెంట్ల భూమి జాతీయ రహదారిలో పోయిందని నష్ట పరిహారం అందించాలని వినతి పత్రం అందజేసారు. జి.మాడుగుల మండలం కోరాపల్లి గ్రామానికి చెందిన అరగడి కాంతమ్మ తన భర్త మృతి చెందారని రేషన్ కార్డు నుండి తన భర్త పేరును తొలగించి కొత్త రేషన్ కార్డు మంజూరు చేయాలని కోరారు. పాడేరు మండలం జి.ముంచంగిపుట్టు గ్రామంలో 13 మంది లబ్దిదారులకు 13 మినీ గోకులం షెడ్లు మంజూరయ్యాయని నిర్మాణాలు మధ్యలో నిలుపుదల చేసారని, పూర్తి చేయాలని ఎం. మోహనరావు, పొట్టంగి ధర్మారావు తదితరులు వినతి పత్రం సమర్పించారు. పెదబయలు మండలం కుంతర్ల పంచాయతీ కె. బొడ్డా పుట్టు గ్రామస్తుడు ఎం. బాబూజీ మొయ్యల గుమ్మి నుండి కె. బొడ్డాపుట్టు గ్రామం వరకు 5 కిలో మీటర్ల తారు రోడ్డు నిర్మించాలని వినతి పత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ. ఎం. పద్మావతి, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ. కొండలరావు, గిరిజన సంక్షేమ శాఖ ఇఇ రాజు, డివిజనల్ పంచాయతీ అధికారి పి.ఎస్. కుమార్, జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి. ఎస్. నంద్, జిల్లా ఉద్యాన వన అధికారి రమేష్ కుమార్రావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఊరూరా ఉత్సాహంగా గ్రామసభలు

అరకులోయ గ్రామసభలో పాల్గొన్న సర్పంచ్ దాసుబాబు

ప్రజాశక్తి - అరకులోయరూరల్: ప్రజలందరి సహకారంతోనే గ్రామ పంచాయతీల అభివృద్ధి సాధ్యమవుతుందని పెదలబుడు సర్పంచ్ పెట్టెలి దాసుబాబు అన్నారు. అరకులోయ టిటిడి కళ్యాణ మండపంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, పెదలబుడు గ్రామానికి రాష్ట్రస్థాయిలో గుర్తింపు ఉందని దాన్ని కాపాడుకునేందుకు ప్రజలంతా సహకరించాలన్నారు. గ్రామ సభలో ప్రధానంగా ఫీడర్ కాలువలు, కొత్తగా పంట కాలువల నిర్మాణంపై చర్చించారు. అరకు టౌన్షిప్ ను మొక్కలతో సుందరంగా తీర్చిదిద్దేందుకు ఇప్పటికే పనులు ప్రారంభించామన్నారు. పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్, పంచాయతీరాజ్ డిఇ రామం, జడ్పిటిసి శెట్టి రోషిణి, ఎంపీటీసీలు దురియా ఆనంద్, శత్రుఘ్ను, భీమరాజు , వార్డు మెంబర్లు ఉప సర్పంచ్ చందు నిర్మల, ఎల్ బి కిరణ్ పాల్గొన్నారు.

డుంబ్రిగుడ: మండల వ్యాప్తంగా నున్న 18 పంచాయితీ గ్రామాల్లో ఆయా పంచాయతీ సర్పంచ్ల అధ్యక్షతన శుక్రవారం గ్రామసభలు నిర్వహించారు. . గసభ పంచాయితీలో స్థానిక సిపిఎం సర్పంచ్ పి సునీత అధ్యక్షతన గ్రామసభ జరగగా, ఖండ్రుమ్ పంచాయతీలో సర్పంచ్ కె.హరి, కొర్రాయి పంచాయతీలో సర్పంచ్ పి.కొములు అధ్యక్షతన గ్రామసభలు మండల కేంద్రం పోతంగి పంచాయితీలో జరిగిన గ్రామసభలో ఐటిడిఎపిఓ వి అభిషేక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

చింతపల్లి : సమస్యల పరిష్కారమే గ్రామసభ ముఖ్య ఉద్దేశమని సర్పంచ్ దురియా పుష్పలత అన్నారు. నోడల్ అధికారిణి, ఎంపీడీవో ఆశాజ్యోతి ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ అధ్యక్షతన గ్రామసభలో తాగునీటి, మురుగు కాలువలు తదితర సమస్యలపై ఎక్కువగా వినతులు సమర్పించారు. స్థానిక ఉపసర్పంచ్ నూర్ సాహెబ్, మండల కో ఆప్షన్ సభ్యుడు నాజర్ వల్లి, తెదేపా జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లంగి జ్ఞానేశ్వరి, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆనంద్, వార్డు సభ్యురాలు ఝాన్సీ రాణి పాల్గొన్నారు.

అనంతగిరి: మండలంలోని పంచాయతీ కేంద్రాలలో ఉపాధి హామీ పథకం కింద వివిధ అభివృద్ధి పనులు గుర్తించేందుకు గ్రామ సభలు నిర్వహించారు. అనంతగిరి, ఎగువశోభ పంచాయతీల్లో చేపట్టిన కార్యక్రమాలకు జెడ్పిటిసి దీసరి గంగరాజు, ఎంపీపీ శెట్టి నిలవేణి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో నగేష్, ఇన్ చార్జి తహశీల్దార్, అధికారులు పాల్గొన్నారు

చింతపల్లి : తమ్మంగుల పంచాయతీ సర్పంచ్ సమితి లక్ష్మయ్య అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. జనసేన పార్టీ మండల అధ్యక్షుడు వంతల బుజ్జిబాబు హాజరయ్యారు. ఉపాధి హామీ పథకం నిధులతో పంచాయతీ పరిధిలోని గ్రామాలకు సిసి రహదారులు, తాగునీటి సౌకర్యం కల్పించడమే లక్ష్యంగా గ్రామ సభలు దోహదపడతాయన్నారు. బుజ్జి బాబు మాట్లాడుతూ, పార్టీలకు అతీతంగా కులమత బేధాలు లేకుండా అభివృద్ధి జరగాలనే లక్ష్యంతో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగానే పంచాయతీలు కుంటు పడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంరక్షకురాలు కృపారాణి, టిడిపి మండల కార్యవర్గ సభ్యులు క్లస్టర్ ఇన్చార్జి వంతల భీమన్న, పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ సిందేరి మల్లేశ్వరరావు, జనసేన పార్టీ మండల కమిటీ సభ్యుడు వంతల సందేశ్ పాల్గొన్నారు.

దేవీపురంలో నిర్వహించిన గ్రామసభ

తూతూమంత్రంగా సభల నిర్వహణ : సిపిఎం

చింతపల్లి: ఉపాధి హామీ గ్రామ సభలు తూతూమంత్రంగా జరపడంతో ప్రజలకు ఉపయోగం లేదని సిపిఎం మండల ప్రధాన కార్యదర్శి పాంగి ధనుంజయ్ తెలిపారు. కోరుకొండ గ్రామసభకు హాజరైన ధనుంజయ్ పలు అంశాలపై అధికారులను ప్రశ్నించారు. గతంలో వచ్చిన అర్జీల్లో ఎన్ని పరిష్కారం అయ్యాయన్నారు. ఉపాధి హామీ పథకానికి సంబంధించి కేంద్ర బడ్జెట్లో నిధులు బిజెపి ప్రభుత్వం తక్కువ కేటాయించిందన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలీల వేతనం రూ. 400కు పైగా పెంచాలని, కనీసం 150 రోజుల పని కల్పించాలని డిమాండ్ చేశారు.

అనంతగిరి గ్రామసభలో మాట్లాడుతున్న గంగరాజు

హుకుంపేట: రాష్ట్ర ప్రభుత్వం పల్లె ప్రగతికి కృషి చేస్తుందని మండల ప్రజా పరిషత్ అధికారి ఆర్ వెంకటరమణ అన్నారు. మండలంలోని 33 పంచాయల్లో అధికారులతో గ్రామసభలు నిర్వహించారు. .ఇంకుడు గుంతల ఏర్పాటు, పంట కుంటల నిర్మాణం, పశువుల షెడ్ల నిర్మాణంపై వినతులు అందాయి.

రంపచోడవరం : గ్రామాల అభివృద్దే ధ్యేయంగా ఉపాధి హామీ గ్రామసభలు నిర్వహించినట్లు స్థానిక ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. మండలంంలోని ఫోక్స్పేట, బోలగొండ పంచాయతీలలో జరిగిన గ్రామసభల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. గత ప్రభుత్వ హయాంలో పంచాయతీలకు నిధులు కేటాయించలేదని, పంచాయతీలకు వచ్చిన నిధులను కూడా దారి మళ్లించ గ్రామాల అభివృద్ధిని గాలికి వదిలేశార ఆరోపించారు. కార్యక్రమాల్లో రంపచోడవరం ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ కట్టా సింహాచలం, సబ్ కలెక్టర్ ప్రశాంత్కుమార్, బోలగొండ సర్పంచ్ పల్లాల సీతమ్మ, ఎంపిడిఓ టిడిపి మండల అధ్యక్షుడు కారం సురేష్ బాబు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి : గ్రామసభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, రాజవొమ్మంగి సర్పంచ్ జి.రమణి, ఎంపీడీవో లోకుల యాదగిరిశ్వరరావు, తహశీల్దార్ కె సత్యనారాయణ అన్నారు, మండలంలోని రాజవొమ్మంగి, చికిలింత, లోదొడ్డి, జడ్డంగి, దూసరపాము తదితర గ్రామాల్లో ఆయా పంచాయతీల సర్పంచులు ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామసభలు నిర్వహించారు. పలు విజ్ఞాపనలు, వినతులు స్వీకరించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్లు కొండ్ల సూరిబాబు, కుంజం జగన్నాథం, లోతా రామారావు, కె మురళీకృష్ణ, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, టిడిపి, బిజెపి, జనసేన, వైసిపి, సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

మోతుగూడెం : చింతూరు మండలం, మోతుగూడెం గ్రామంలో జరిగిన ఉపాధి హామీ గ్రామసభలో ఏడు గ్రామాల ప్రజలు పాల్గొని వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వీటిపై గ్రామసభలో ఎస్టిమేట్ వేసి తీర్మానం చేయడం జరిగింది. ఉపాధి హామీ కూలీల సమస్యలు అడిగి తెలుసుకుని తీర్మానంలో పొందుపర్చారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ రవి నాయక్, ఎంపీటీసీ వేగి నాగేశ్వరరావు, సర్పంచ్ ఆకేటి సీత పాల్గొన్నారు.

రంపచోడవరం గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిరీషాదేవి

సీలేరు : జీకే వీధి మండలం సీలేరు సచివాలయంలో సర్పంచ్ దుర్జో అధ్యక్షతన గ్రామసభ జరిగింది. పంచాయతీ పరిధిలో 11 సీసీ రోడ్లు, 11 సీసీ డ్రైన్లు, శ్మశాన వాటిక గ్రావెల్ రోడ్డు, కాంపౌండ్ వాల్స్, కమ్యూనిటీ హాల్, బీటీ రోడ్లు తదితర పనులకు ప్రతిపాదనలు చేసి గ్రామసభలో తీర్మానం చేశారు. పంచాయతీ కార్యదర్శి వాసం శ్రీనివాస్, ఎంపీటీసీ పిల్లా సాంబమూర్తి, ఉపసర్పంచి కే .వల్లి ప్రసాద్, పంచాయతీ గుమస్తా ప్రకాష్ పాల్గొన్నారు.

మారేడుమిల్లి : మండలంలోని 12 గ్రామపంచాయతీల్లో ఉపాధి హామీ గ్రామసభలు శుక్రవారం నిర్వహించారు. మారేడుమిల్లి గ్రామ సచివాలయంలో ఎంపీడీవో ఏ వీర కిషోర్ ఆధ్వర్యంలో జరిగిన గ్రామసభలో పలువురు గ్రామస్తులు సమస్యలను అధికారులకు విన్నవించారు. ఈ సభల్లో పలు సమస్యలపై అధికారులకు ప్రజలు దరఖాస్తుల ద్వారా తెలియజేశారు. సర్పంచ్ కొండ జాకబ్, జడ్పిటిసి బాలాజీ బాబు, వైస్ ఎంపీపీ కొండ రవికుమార్, ఏపీవో రెడ్డి బాబు, పంచాయతీ సెక్రెటరీ పరమేశ్వరి పాల్గొన్నారు.

దేవీపట్నం : మండలంలోని వివిధ పంచాయితీల్లో శుక్రవారం ఉపాధి హామీ గ్రామసభలు నిర్వహించారు. ఇందుకూరుపేట, ఏనుగులగూడెం, పూడిపల్లి పంచాయతీల్లో ఆయా సర్పంచ్లు కారం కృష్ణబాబు, కుంజం రాజామాణి, కొమరం నర్సయ్యమ్మ ఆధ్వర్యాన పలు సమస్యలపై తీర్మానాలు చేశారు. శరభవరం పంచాయితీలో గ్రామ సభ జరుగుతుండగా ఇరు వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

విఆర్.పురం : మండలంలోని పెద్దమటపల్లి, రామవరం, ములకనపల్లి, రేఖపల్లి, పంచాయతీ పరిధిలోని సచివాలయాల వద్ద శుక్రవారం గ్రామసభలు జరిగాయి. రేఖపల్లిలో సర్పంచ్ పూనం సరోజినీ అధ్యక్షతన జరిగిన గ్రామసభలో ఎంపీపీ కారం లక్ష్మి పాల్గొని మాట్లాడారు. ఉపాధి హామీ పథకం ద్వారా పూల తోటలు, పండ్ల తోటలు, పశువులకు, మేకలకు, కోళ్లకు షెడ్లు నిర్మాణం వంటి పనులను రైతులు ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ సభల్లో సర్పంచ్లు పులి సంతోష్ కుమార్, సర్పంచ్ వెట్టి లక్ష్మి, కారం బుచ్చమ్మ, సవల మారయ్య, ఎంపీటీసీలు పూనెం ప్రదీప్ కుమార్, బంధం విజయలక్ష్మి, సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ, వైసీపీ, టిడిపి నాయకులు రామారావు, ప్రకాష్రావు పాల్గొన్నారు.

విఆర్.పురం గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపిపి లక్ష్మి

ఆగని ఫార్మా ప్రమాదాలు

ఎసెన్షియా ఘోరం మరువకముందే సినర్జిన్లో ఘటన

బయటపడుతున్న ఫార్మా యాజమాన్యాల నిర్లక్ష్యం

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి

భద్రతా ప్రమాణాలను యాజమాన్యాలు పాటించకపోవడం వల్లే ఫార్మా కంపెనీల్లో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని ఇంతవరకు చేసిన వాదనలు నిజమవుతున్నాయి. భద్రత పట్ల తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే ప్రమాదాలు సంభవిస్తున్నాయని ప్రమాదం జరిగిన ప్రతి సందర్భంలోనూ కార్మిక సంఘాలు చెబుతున్న మాటలు అక్షర సత్యాలుగా నిలుస్తున్నాయి. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం సెజ్లోని ఎసెన్షియా ఫార్మా కంపెనీలో జరిగిన ప్రమాదంలో 17 మంది మృతి చెందిన విషయం తెలిసిందే. గురువారం ఈ సంఘటనా స్థలాన్ని పరిశీలించిన తరువాత మీడియా సమావేశంలో యాజమాన్య నిర్లక్ష్యం కారణంగా ప్రమాదం జరిగిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. అయినా యాజమాన్యంపై కేసు నమోదుచేయడానికి ప్రభుత్వం ఇష్టపడలేదు. యాజమాన్యాన్ని రక్షించేందుకు ఈ ప్రమాదంపై ఉన్నత స్థాయి కమిటీని నియమిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని చంద్రబాబు చెప్పడం 17 మందిని తన నిర్లక్ష్యం వల్ల బలితీసుకున్న యాజమాన్యాన్ని రక్షించడానికేనని అర్థమవుతోంది.

అసెన్షియా ప్రమాదంపై చర్చ జరుగుతుండగానే పరవాడ ఫార్మా సిటీలోని సినర్జిన్ యాక్టివ్ ఇన్గ్రేడియంట్స్ కంపెనీలో గురువారం రాత్రి జరిగిన ప్రమాదంలో నలుగురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. రియాక్టర్లో కెమికల్ ఛార్జ్ చేస్తున్నప్పుడు మ్యాన్హోల్ నుంచి కెమికల్ లీకవడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఇక్కడ కూడా యాజమాన్య నిర్లక్ష్యమే కారణమని అధికారులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. వాస్తవానికి ప్రమాద సంకేతాలను తెలియజేసే సెన్సార్ వ్యవస్థ కంపెనీల్లో లేకపోవడంతో పెద్ద ప్రమాదం ఏర్పడి, తప్పించుకొనే అవకాశంలేక కార్మికులు మృతిచెందడం, గాయపడ్డం జరుగుతోంది. ఎసెన్షియా ఫార్మాలో వేపర్ క్లౌడ్ ఎక్స్ప్లోజన్ను కారణంగా అధికారులు తేల్చారు. ఈ కంపెనీల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులు ముందుగా తెలియజేసినా యాజమాన్యం పట్టించుకోలేదు. సాల్వెంట్ ప్రక్రియలో లీకవడంతో రియాక్టర్ పేలి పెద్ద ప్రమాదానికి దారితీసింది. సేఫ్టీ ఆడిట్ సరిగా యాజమాన్యం నిర్వహించకపోవడం, లోపాలను సరిచేయకపోవడం, భద్రతకు డబ్బులు ఖర్చు పెట్టడానికి ఆసక్తి చూపకపోవడంతో కార్మికులు, ఉద్యోగుల ప్రాణాలు పోయి, వారి కుటుంబాలు వీధినపడుతున్నాయి. ఫార్మా కంపెనీల్లో ప్రమాదం జరిగిన ప్రతిసారి యాజమాన్యం నిర్లక్ష్యం కొట్టిచ్చినట్లు కనబడినా సరిచేసే ప్రయత్నం ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం చేయకపోవడంతో ప్రమాదాలు కొనసాగుతున్నాయి.

ఇండస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సినర్జిన్ ఫార్మా ప్రమాద బాధితులు

సినర్జిన్ ఫార్మాలో ఘటనా స్థలం వద్ద వివరాలు సేకరిస్తున్న పోలీసులు

సినర్జిన్ ఫార్మా ప్రమాదంపై సమగ్ర విచారణ జరపాలి

- సిపిఎం, సిఐటియు డిమాండ్

అనకాపల్లి : పరవాడ ఫార్మా సిటీలోని సినర్జిన్ యాక్టివ్ ఇన్గ్రేడియంట్స్ కంపెనీలో జరిగిన ప్రమాదంపై సమగ్ర విచారణ జరపాలని, కంపెనీ యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి కె.లోకనాథం డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ, కోశాధికారి వివి.శ్రీనివాసరావులతో కలిసి శుక్రవారం ఘటనా స్థలాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అచ్యుతాపురం ఎసెన్షియా ఫార్మా ఘటన జరిగి 24 గంటలు గడవక ముందే పరావాడ ఫార్మాలో మరో ప్రమాదం జరిగిందంటే కంపెనీ యాజమాన్యాలు ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయో అర్థమవుతుందన్నారు. ఫార్మా పరిశ్రమల్లో కార్మికుల ప్రాణాలను యాజమాన్యాలు గాలికి వదిలేస్తున్నాయని తెలిపారు. భద్రతా ప్రమాణాలు పాటించడంలో ఫార్మా కంపెనీలు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం యాజమాన్యాల పట్ల ఉదాసీనంగా వుండడం వల్లే తరుచూ ఈ ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. ప్రమాదాలు జరిగిన కంపెనీ యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకొని వుంటే నేడు ఇలాంటి ప్రమాదాలు మరలా సంభవించేవి కాదన్నారు. సినర్జిన్ ప్రమాదంపై సమగ్ర విచారణ జరపాలని సిఐటియు అనకాపల్లి జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్.శంకరరావు, జి.కోటేశ్వరరావు ఒక ప్రకటన విడుదల చేశారు.

పోర్టు సమ్మెను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ఈ నెల 28 నుంచి పోర్టులో జరగనున్న నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలని అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం పోర్టు టిఎం ఆఫీస్ వద్ద సిహెచ్డి మూడు షిఫ్టుల్లో గేటు సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పోర్టు, డాక్ కార్మికులకు షరతులు లేని వేతన ఒప్పందం చేయాలని, మూడు సంవత్సరాల బోనస్ బకాయిలను వెంటనే చెల్లించాలని, పోర్టు హాస్పిటల్, ఆస్తులను అమ్మరాదని, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. గేటు సమావేశాలలో సిఐటియు అనుబంధ ఫెడరేషన్ ఆల్ ఇండియా కార్యదర్శి బి.జగన్, పలు సంఘాల నాయకులు బిసిహెచ్.మసేన్, సత్యరాజ్, కె.మంగయ్య నాయుడు, కె.సత్యనారాయణ, బి.లక్ష్మణరావు, వురుకూటి రామలింగేశ్వరరావు పాల్గొన్నారు.

ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీకి ముమ్మర ఏర్పాట్లు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఈ నెల 25వ తేదీ అర్ధరాత్రి నుంచి జరగనున్న ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీకి సంబంధించి పోర్టు స్టేడియంలో ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నాయి. రోజుకు సుమారు 500 నుంచి 800 వరకు అభ్యర్థులు వచ్చే అవకాశం ఉన్నందున అందుకు తగ్గట్లు పనులు చేపడుతున్నారు. ఇప్పటికే డైమండ్ జూబ్లీ మైదానంలో బ్యారికేడింగ్, విద్యుత్ దీపాలు, సీసీ టీవీల ఏర్పాటు పనులు పూర్తి చేశారు. అభ్యర్థులు వేచి ఉండేందుకు, ఎంపిక ప్రక్రియలో రిజిస్ట్రేషన్, పత్రాల స్కానింగ్, ఇతర అంశాల పర్యవేక్షణకు సంబంధించి కౌంటర్లు ఏర్పాటు చేశారు. అధికారులు, సిబ్బంది ఉండేందుకు అనువుగా వసతి ఏర్పాట్లు, మైదానం వెలుపల అభ్యర్థులు క్యూలైన్లలో వచ్చేందుకు వీలుగా బారికేడ్లు సిద్ధం చేశారు. ఎక్కడికక్కడ సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తూ ఇతర పనులను యుద్ధప్రాతిపదికన చేస్తున్నారు. పనులను జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అధికారులకు సంబంధిత మార్గదర్శకాలు జారీ చేస్తునా

భయం వీడితే విజయం మీదే..

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : మహిళలు వ్యాపార రంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే వారిలోని భయాలను విడిచి పెట్టాలని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత అన్నారు. శుక్రవారం ఉదయం బీచ్ రోడ్డులోని పార్క్ హోటల్లో మహిళా పారిశ్రామికవేత్తల సదస్సు జరిగింది. సిఐఐ పిఎస్యు కనెక్ట్ - 2024 పేరిట ఎపి చాంబర్స్ ఉమెన్ ఎంటర్పెన్యూర్ వింగ్, ఎఎల్ఇఎపి, విసిఐ ఉమెన్ వింగ్, వాస్సివా సంస్థలు సంయుక్తంగా ఈ కార్యక్రమం చేపట్టాయి. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ మహిళలు వినియోగదారులు ఉపయోగించే ఉత్పత్తులను ఎంచుకోవడం ద్వారా వ్యాపారంలో 70 శాతం విజయం సాధించవచ్చునని తెలిపారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల సాధికారతపై మహిళలు దృష్టి సారించాలన్నారు. పలు రంగాలలో మహిళలు నాయకత్వ స్థానాన్ని ఆక్రమించినప్పటికీ పలు సందర్భాలలో లింగ వివక్షతతో వక్రీకరించబడుతున్నారని తెలిపారు. దీనిని రూపుమాపేందుకు సమసమాజాన్ని పెంపొందించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తాను పాఠశాల ఉపాధ్యాయిని స్థాయి నుంచి రాష్ట్ర హోం మంత్రి స్థాయికి ఎదిగిన ప్రస్థానాన్ని వివరిస్తూ రాత్రికి రాత్రే విజయం సాధించలేదని, అవిశ్రాంత కృషి, నిర్భయ వైఖరి కారణంగా తాను ఈ విజయం సాధించానని అన్నారు. మహిళల నేతృత్వంలోని స్టార్టప్ కంపెనీలకు ఆర్థిక సంస్థలు మద్దతు ఇవ్వాలని కోరారు. మరొక ముఖ్య అతిథి మనోజ్ వైభవ్ జెమ్స్ అండ్ జ్యువెలర్స్ చైర్పర్సన్ జిబిఎం.రత్నకుమారి మాట్లాడుతూ మహిళలు వ్యాపారాన్ని ఓపిగ్గా నిర్వహించాలని అన్నారు. అనంతరం హెచ్సిఎల్, హెచ్డిఎఫ్సి మ్యూచువల్ ఫండ్స్, ఎన్టిపిసి, తదితర సంస్థల ప్రతినిధులు డెవలప్మెంట్ అవకాశాలపై ప్రసంగించారు. కార్యక్రమంలో సిఐఐ ఆంధ్రప్రదేశ్ వైస్ చైర్మన్ జి.మురళీకృష్ణ, సిఐఐ విశాఖపట్నం అధ్యక్షులు గ్రంధి రాజేష్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విశాఖపట్నం సర్కిల్ డిజిఎం పంకజ్ కుమార్ పాల్గొన్నారు. న్రు. వివిధ విభాగాల అధికారులు దగ్గరుండి పనులను చేయిస్తున్నారు.

నేడు కళాభారతి వార్షికోత్సవం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : 37 సంవత్సరాలుగా కళాకారులను, కళలను ప్రోత్సహిస్తూ, వారికి సహాయ సహకారాలు అందిస్తున్న విశాఖ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ కళాభారతి వార్షికోత్సవ వేడుకలను ఈ నెల 24 నుంచి 29 వరకు నిర్వహిస్తున్నామని కళాభారతి అధ్యక్షులు మంతెన సత్యనారాయణ రాజు తెలిపారు. శుక్రవారం ఉదయం కళాభారతిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ వేడుకల్లో భాగంగా ప్రఖ్యాత క్లారినెట్ విద్వాంసులు ఎకెసి.నటరాజన్కు 'నాద విద్యా భారతి' బిరుదుతోపాటు లక్ష రూపాయల నగదు ప్రోత్సాహకం, స్వర్ణకమలాన్ని శనివారం సాయంత్రం అందిస్తున్నామని తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మిజోరం గవర్నర్ డాక్టర్ కంభంపాటి హరిబాబు, తూర్పు నావికాదళ విభాగాధిపతి వైస్ అడ్మిరల్ రాజేష్ పెందార్కర్ హాజరవుతారని వెల్లడించారు. గౌరవ కార్యదర్శి గుమ్మలూరు రాంబాబు మాట్లాడుతూ ఆరు రోజులపాటు నిర్వహించే కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. ప్రవేశం ఉచితమని, ప్రజలంతా హాజరై వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. మీడియా సమావేశంలో పైడా కృష్ణ ప్రసాద్, మల్లికా మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ సెక్యూరిటీపై పోర్టులో అవగాహన

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విజిలెన్స్ అవగాహనా వారోత్సవాలలో భాగంగా విశాఖ పోర్టు పరిపాలనా భవనంలోని సాంబమూర్తి ఆడిటోరియంలో సైబర్ సెక్యూరిటీపై రెండు రోజుల పాటు అధికారులు, ఉద్యోగులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జాగరూకత, అవగాహన, భద్రత థీమ్తో దీన్ని చేపట్టారు. పోర్ట్ డిప్యూటీ చైర్మన్ దుర్గేష్ కుమార్ దూబే ముఖ్య అతిథిగా హాజరయ్యారు.